
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 313 | గురువారం 18 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# జీఎస్టీ సంస్కరణలు..
# హెల్త్ పాలసీ ద్వారా ఏపీకి రూ.750 కోట్ల ఆదా

### తగ్గనున్న ఏసీ, ఫ్రిడ్జ్‌ల ధరలు
### అసెంబ్లీలో సీఎం చంద్రబాబు



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 18):**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు తీసుకరావడం వల్ల యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ. 750 కోట్ల వరకు ఆదా అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూ, కేంద్ర నిర్ణయాన్ని అభినందిస్తూ దేశంలో తొలి సారి ఎపి శాసన సభలో తీర్మానం చేశారు. అసెంబ్లీలో గురువారం జీఎస్టీ తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. జీఎస్టీ ప్రయోజనాలపై రాష్ట్ర వ్యాప్తంగా - మిగతా2లో

## అసెంబ్లీలో ప్రజల గొంతు వినాలని కూటమికి లేదు



**శాసనసభలో తాము మాట్లాడేలా తగిన సమయం కేటాయించడం ఇష్టం లేకనే, వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు**

**ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైంది**

**అసలు రాష్ట్రంలోప్రభుత్వం ఉందా? అన్న సందేహం ప్రజలకు కలుగుతోంది**

**తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. శాసనసభ, మండలి సమావేశాల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వంపై ఇంత తక్కువ వ్యవధిలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైందని - మిగతా2లో

## 10 రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు

### బీఏసీలో నిర్ణయం

### 20, 21, 28 అసెంబ్లీకి సెలవులు

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 18):**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 30 వరకు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. 20, 21, 28 తేదీల్లో సెలవు ఉన్నట్లు తెలిపారు. సభలో చర్చించేందుకు 18 అంశాలను తెదేపా, 9 అంశాలను భాజపా ప్రతిపాదించింది. జీఎస్టీ సంస్కరణలపై గురువారం శాసనసభలో చర్చ జరిగింది. 19న జలవనరుల అంశం, 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్%-%6, 26న క్వాంటం వ్యాలీ, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30న రాయలసీమ%-%కోస్తా%-%ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశంపై చర్చ చేపట్టనున్నారు.



# సీమ ప్రజల కల్పవృక్షం ‘ఆర్డీటీ’

### కేంద్రాన్ని ఒప్పించి ఎఫ్‌సీఆర్‌ఏని రెన్యూవల్ చేయించాలి
### అసెంబ్లీలో గళం విప్పిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 18):**






రాయలసీమ ప్రజల కల్పవృక్షం అయిన అనంతపురంలో ఉన్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన ఎఫ్‌సీఆర్‌ఏని రెన్యూవల్ చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు. అసెంబ్లీలో గురువారం పేదల పక్షాన ఆమె గళం వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలకు ఆపన్నహస్తం అందిస్తున్న ఆర్డీటీ ఇతర దేశాల నుంచి వస్తున్న నిధులపై విధించిన ఆంక్షలు ఎత్తివేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఆర్డీటీ గొప్ప వరప్రసాదం. పేదల పాలిట కల్పవక్షం అన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కల్పిస్తోందని, ఇందులో భాగంగానే వైద్య, విద్య, క్రీడల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 3,891 గ్రామాల్లో ఆర్డీటీ తమ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఎస్సీ ఎస్టీ కాలనీల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అనంతపురం జిల్లాలో ఆర్డీటీ ఆధ్వర్యంలో మూడు ఆస్పత్రులు నిర్వహిస్తున్నారని తద్వారా లక్షలాది మందికి ప్రయోజనం కల్గుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్‌ను నిలిపివేయడంతో సంస్థ కార్యకలాపాలు ఆగిపోయాయని, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## టూరిజం ప్రైవేటుకు ఇచ్చే చర్య దుర్మార్గం

- చంద్రబాబు విధానాలను మార్చుకోకపోతే పరిణామాలు తప్పవు...
- అన్ని పార్టీలు, ప్రజా సంఘాలను ఏకం చేసి ఉద్యమిస్తాం...
- టూరిజం ఉద్యోగుల నిరసనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 18**

పర్యాటకులకు వివిధ ప్రకృతి అందాలు, ఆనందం, అహ్లాదాన్ని అందించే ఏపీ టూరిజాన్ని కూడా వదిలిపెట్టకుండా ప్రైవేట్ పరం చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ టూరిజంలోని 20 హెూటల్స్‌ను ప్రైవేటీకరణకు నిరసనగా ఏఐటీయూసీ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం విజయవాడలోని - మిగతా2లో



# అసెంబ్లీలో ప్రజల గొంతు వినాలని కూటమికి లేదు

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. అసలు రాష్ట్రంలోప్రభుత్వం ఉందా? అన్న సందేహం ప్రజలకు కలుగుతోందన్నారు. శాసనసభలో తాము మాట్లాడేలా తగిన సమయం కేటాయించడం ఇష్టం లేకనే, వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మొత్తం సభ్యులతో కలిపి, కేవలం ఒక ఎమ్మెల్యేకు మాత్రమే ఇచ్చే అతి తక్కువ సమయంలో ప్రజా సమస్యలు ఎలా ప్రస్తావిస్తామని ఆయన ప్రశ్నించారు. అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్న ఆయన, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, నిలదీసేందుకు అవసరమైన పూర్తి మెటీరియల్ సిద్ధంగా ఉందని, కానీ మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వడం లేదు కాబట్టే.. సభకు హాజరు కావడం లేదని తేల్చి చెప్పారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..

**విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు నిర్వీర్యం:**

రాష్ట్రంలో కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం ఏడు త్రైమాసికాలు పెండింగ్. ప్రతి క్వార్టర్‌కు రూ.700 కోట్లు. గత ఏడాది ఎన్నికల ముందు.. 2024 జనవరి%-%మార్చి మొదలు ఈ ఏడాది సెప్టెంబరు వరకు చూస్తే.. మొత్తం ఏడు క్వార్టర్లు.. అంటే దాదాపు రూ.4900 కోట్లు బకాయి. అయితే ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.900 కోట్లు మాత్రమే. అంటే ఇంకా దాదాపు లా రూ.4 వేల కోట్లు బకాయి. వసతి దీవెన గత ఏడాది రెండు దఫాలు. ఈ ఏడాది మరో దఫా పెండింగ్. అలా మొత్తం రూ.4200 కోట్లు బకాయి.

**తాడేపల్లిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వైఎస్ జగన్ భేటీ**

వసతి దీవెన కింద మరో రూ.2,200 కోట్లు బకాయి పడ్డారు. అలా ఈ రెండు పథకాలకే రూ.6,200 కోట్లు బకాయి పడ్డారు. కాలేజీలు కూడా చేతులెత్తేసే పరిస్థితులు వచ్చాయి. స్కూళ్లలో నాడు%-%నేడు పనులన్నీ గాలికి ఎగిరిపోయాయి. గోరుముద్ద నాశనం అయ్యింది. ట్యాబులిచ్చే కార్యక్రమం ఆగిపోయింది. సీబీఎస్‌ఈని రద్దు చేశారు. సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్ గాలికి ఎగిరిపోయింది. స్కూళ్లలో మినరల్ వాటర్ ప్లాంట్లు పని చేయకపోవడం కూడా ఆగిపోయింది. ఇంకా పిల్లలకు ఇచ్చే చిక్కీలు కూడా ఆపేశారు. ఇక వైద్య రంగం పరిస్థితి చూస్తే మరింత ఘోరంగా ఉంది. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీని ఆపేశారు. ఆరోగ్య శ్రీకి రూ.3500 కోట్లకు పైగా బకాయి పడ్డారు. దీంతో పథకంలో వైద్యం చేయలేమని ఆస్పత్రుల్లో బోర్డులు పెట్టేస్తున్నారు. ఇంకా ఆరోగ్య ఆసరా కింద రూ.600 కోట్ల బకాయి పడ్డారు.

**ఇవీ మెడికల్ కాలేజీల ప్రయోజనాలు:**

మన ప్రభుత్వంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టి, ఏడు కాలేజీలు పూర్తి చేశాం. ఒక మెడికల్ కాలేజీ అనేది కేవలం కాలేజీ మాత్రమే కాదు. దాంతో టీచింగ్ హాస్పిటల్ ఉంటుంది. మంచి వైద్య సేవలందుతాయి. అది ప్రభుత్వ బాధ్యత. ఒకవేళ ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు నడపకపోతే.. ఆయా రంగాల్లో ప్రైవేటు దోపిడిని అరికట్టగలుగుతారా? అందుకే ఎక్కడైనా, వాటిని ప్రభుత్వం తప్పనిసరిగా నిర్వహిస్తుంది. మనం ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ పనులు మొదలుపెట్టాం. దాని వల్ల అక్కడ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్య సేవలందుతాయి. ఒక మెడికల్ కాలేజీ ఉంటే, సీనియర్ వైద్యులు, స్పెషలిస్టులు, నర్సులు అందరూ అందుబాటులోకి వస్తారు. వైద్య సేవలందిస్తారు. అలా ప్రజలకు మంచి వైద్యం అందడమే కాకుండా, మన పిల్లలకు.. ముఖ్యంగా నిరుపేద పిల్లలకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి.

**వ్యవసాయ రంగం పరిస్థితి దారుణం:**

రైతులకు యూరియా కూడా సప్లై చేయని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. మొత్తం బ్లాక్ మార్కెట్‌ను నడిపిస్తున్నారు. ఇంకా ఏ పంటకూ గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. ఏ పంటకు ఎంత ధర ఇవ్వాలన్న దానిపై నాడు మనం ప్రతి గ్రామంలోనూ పోస్టర్ ఇచ్చే వాళ్లం. సీఎం యాప్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రైతులకు తోడుగా నిలబడే వాళ్లం. మార్కెట్ జోక్యంతో మంచి ధరలకు పంటలు కొన్నాం. అందుకు రూ.7800 కోట్లు ఖర్చు చేశాం. కానీ ఈ ప్రభుత్వంలో ఏమీ లేవు. ఉచిత పంటల బీమాను కూడా రద్దు చేశారు. అన్నదాతా సుఖీభవ కింద రెండేళ్లకు రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చారు. వ్యవసాయం చేయడానికి రైతులు భయపడుతున్నారు. ఇలా అన్ని రంగాల్లోనూ పూర్తిగా తిరోగమనమే.

**ఎక్కడికక్కడ దోపిడి. నీకింత.. నాకింత:**

శాంతి భద్రతల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వ్యవస్థల్లో ఇంత లంచాలు ఎప్పుడూ చూడలేదు. ఎక్కడికక్కడ సిండికేట్లుగా మారి వసూళ్లు చేస్తున్నారు. పెదబాబుకు ఇంత, చిన బాబుకు ఇంత అని పంచుతున్నారు. లిక్కర్‌ను ఎమ్మార్పీ కన్నా ఎక్కువకు అమ్ముతున్నారు. అక్రమంగా పర్మిట్ రూమ్‌లు నడుపుతున్నారు. ఉచిత ఇసుక అన్నారు. అది లేదు. ఇంకా క్వార్ట్జ్, సిలికా.. దేన్నీ వదిలిపెట్టడం లేదు. చివరకు ఫ్లైయాష్ కూడా అమ్మేసుకుంటున్నారు.

**అన్నింటా విఫలమైనా నిస్సిగ్గుగా సూపర్‌హిట్!:**

అన్నింటా దారుణంగా విఫలమైనా, ఎన్నికల హామీలు నిలబెట్టుకోకపోయినా, ఇటీవల సూపర్‌సిక్స్.. సూపర్‌హిట్ పేరుతో కార్యక్రమం చేశారు. ఆ సభ సందర్భంగా ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్, ఎన్నికల నాటి యాడ్‌తో చూస్తే పూర్తిగా మారిపోయింది. 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు. 50 ఏళ్లు నిండిన వారందరికీ పెన్షన్ రూ.4 వేలు లేవు. పథకాలు కూడా మారిపోయాయి. ఇదీ ఈ ప్రభుత్వ నిర్వాకం.

**ప్రజల గొంతు వినడం ప్రభుత్వానికి ఇష్టం లేదు:**

అసెంబ్లీలో ప్రజల గొంతు వినిపించాలన్న తపన, ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. నాడు మన ప్రభుత్వం ఉన్నప్పుడు, టీడీపీ నుంచి వారంలోనే 5గురు మనవైపు వచ్చి కూర్చున్నారు. అలా ఇంకొందరిని లాక్కుని, చంద్రబాబుకు ప్రతిపక్ష నాయకుడి హోదా లేకుండా చేద్దామని చాలా మంది సలహా ఇస్తే, నేను వద్దన్నాను. విపక్షం గొంతు వినాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆమేరకు వారికి అవకాశాలు ఇచ్చాం. సభలో వారు చెప్పేది విన్నాం. కానీ, ఈరోజు ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ.. ప్రతిపక్షం లేకుండా ఉండాలని కోరుతోంది. అందుకే మనకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వద్దని అనుకుంటోంది. అందుకే మనల్ని ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. ఇటీవల ప్రెస్‌మీట్‌లో మూడు అంశాలపై గంటన్నర మాట్లాడాను. అలా మనకు అసెంబ్లీలో కూడా అవకాశం ఇస్తేనే, ప్రజా సమస్యలు ప్రస్తావించగలం. అలా కాకుండా ఒక ఎమ్మెల్యే మాదిరిగా కొన్ని నిమిషాల సమయం మాత్రమే ఇస్తే, ఏం మాట్లాడగలం?

**ఉన్నదే ఏకైక విపక్షం.. అయినా..!:**

నిజానికి సభలో ఉన్నవి నాలుగే నాలుగు పార్టీలు. అందులో మూడు కూటమిగా అధికారంలో ఉన్నాయి. ఇక్కడ ఉన్నది ఒకేఒక విపక్షం. అటు టీడీపీ, జనసేన, బీజేపీ మూడు కూటమి. ఇక్కడ మనది ఒకేఒక విపక్షం. కానీ దాన్ని గుర్తించబోమని చెబుతోంది. ఎందుకంటే సభలో ప్రజల గొంతు వినడం ప్రభుత్వానికి ఇష్టం లేదు. అందుకే మన పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. అందుకే సభకు వెళ్లకుండా ఇక్కడ ప్రెస్‌మీట్‌లో ప్రభుత్వాన్ని ఎండగట్టాలని నిర్ణయించాం.

గట్టిగా నిలబడండి. నిలదీయండి:

కానీ, మనకు కౌన్సిల్‌లో మంచి బలం ఉంది. రాజకీయంగా ఎదగడానికి పార్టీకి చెందిన ఎమ్మెల్సీలకు ఇది మంచి అవకాశం. దాన్ని సద్వినియోగం చేసుకోండి. చూస్తుండగానే ఏడాదిన్నర గడిచిపోయింది. మిగిలింది మరో రెండున్నర ఏళ్లు మాత్రమే. మరో అసెంబ్లీ సెషన్ తర్వాత.. చూస్తుండగానే మరో ఏడాది గడుస్తుంది. కాబట్టి, మీరు కౌన్సిల్‌లో గట్టిగా నిలబడండి. గట్టిగా మాట్లాడండి. ప్రజా సమస్యలు లేవనెత్తండి. ప్రభుత్వాన్ని నిలదీయండి.

# 100 శాతం ఆధారాలున్నాయ్


**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి సంచలన ఆరోపణలకు దిగారు. ఓట్ల దొంగతనం ఒక పథకం ప్రకారమే జరుగుతోందని.. ఆ దొంగలను రక్షించే ప్రయత్నంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఉన్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురువారం న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని.. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు.

**100 శాతం ఆధారాలున్నాయ్**

ఓట్ల చోరీ గురించి ఈసీ నుంచి మాకు సమాచారం వస్తోంది. చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఉద్దేశపూర్వకంగానే లక్షల ఓట్లను తొలగించారు. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోనూ పెద్ద ఎత్తున ఓట్లు తొలగించారు. కర్ణాటక ఓటర్లకు లింక్ చేసిన ఫోన్ నెంబర్లన్నీ తప్పుడువే. కాంగ్రెస్‌కు బలమున్న ప్రాంతాల్లోనే ఓట్ల తొలగింపు జరిగింది. ఓట్లను తొలగించేందుకు కొందరు వ్యవస్థను హైజాక్ చేస్తున్నారు. ఫేక్ లాగిన్‌తో కాంగ్రెస్ సానుభూతి ఓట్లను తొలగించారు. ఇవన్నీ ఆరోపణలు కాదు..

**పక్కా ఆధారాలతో చెబుతున్నా..**

ఎవరో 6018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారు.




2023 ఎన్నికల్లో అలంద్‌లో మొత్తం ఎన్ని ఓట్లు తొలగించారో మాకు తెలియదు. ఈ సంఖ్య 6018 కంటే చాలా ఎక్కువ, కానీ 6018 ఓట్లను తొలగిస్తూ ఒకరు చిక్కారు, ఇది యాదృచ్ఛికంగా జరిగింది. అక్కడ బూత్ స్థాయి అధికారి తన మామ ఓటు తొలగించారని చూసి, తన మామ ఓటును ఎవరు తొలగించారో విచారించగా, ఓటు తొలగించిన వ్యక్తి తన పొరుగువాడని తేలింది. అతను తన పొరుగువారిని అడగ్గా, నేను అలా చేయలేదని చెప్పారు. ఓటు తొలగించిన వ్యక్తికి కానీ, ఎవరి ఓటు తీసేశారో వారికి కానీ దీని గురించి తెలియదు. మరెవరో ఈ ప్రక్రియను హైజాక్ చేసి ఓటును తొలగించారు."రాహుల్ గాంధీ కర్ణాటకకు చెందిన కొంతమంది వ్యక్తుల ఉదాహరణ ఇచ్చారు.

**సీఈసీపై సంచలన ఆరోపణలు**

ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవారిని కాపాడుతోంది. అధికారులకు తెలియకుండా జాబితా నుంచి ఓట్లు ఎలా పోతాయి?. కేవలం కాంగ్రెస్ ఓటర్లే టార్గెట్‌గా ఇదంతా నడుస్తోంది. కర్ణాటక సీఐడీ ఓట్ల తొలగింపు వివరాలు 18సార్లు అడిగినా ఈసీ స్పందించడం లేదు. మాకు ఓట్ల తొలగింపు ఐడీల వివరాలు, ఓటీపీలు కావాలి. వారం లోగా సీఐడీ అడిగిన వివరాలు అందించాలి.

**ఓట్ల దొంగలను రక్షిస్తూ..**

కర్ణాటక అలంద్‌లో గోదాబాయ్ పేరుతో 18 ఓట్లు తొలగించారు . మహారాష్ట్ర రాజురా నియోజకవర్గంలో 6,851 ఫేక్ ఓట్లు కలిపారు. కర్ణాటక, యూపీ, మహారాష్ట్ర, హర్యానాలో ఒకే రీతిలో ఓట్ల తొలగింపు జరిగింది. సెంట్రలైజ్డ్ వ్యవస్థ ద్వారా పథకం ప్రకారం రాష్ట్ర ఎన్నికల్లో ఓట్లు డిలీట్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వ్యవస్థ ఆ పని చేయడం లేదు. ఓట్ల దొంగలను సీఈసీ రక్షిస్తోంది. అందుకే ప్రతిపక్ష నేతగా నేను ప్రజల ముందు ఉంచుతున్నా ఓటు చోరీ అనేది ప్రజాస్వామ్యంపై అణుబాంబ్ లాంటిది. కానీ ఇప్పుడు హైడ్రోజన్ బాంబ్ పేలబోతోంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవాళ్లను ఈసీ కాపాడుతోంది. ఓట్లు చోరీ చేస్తున్న వారిని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రక్షిస్తున్నారు. అన్నింటికీ మా దగ్గర ఆధారాలన్నాయ్. ఎన్నికల వ్యవస్థలో అక్రమాలను కోర్టులు పరిశీలించాలి. ఓట్ల చోరీపై న్యాయ వ్యవస్థ దృష్టి సారించాలి అని రాహుల్ గాంధీ కోరారు. ఈ క్రమంలో ఆధారాల పేరిట పలువురు ఓటర్లతో మాట్లాడించిన ఆయన, ఓట్ల అవకతవకల పేరిట జరిగిన అంశాలనూ మీడియా ముందు ప్రవేశపెట్టారు.

# అఫ్గాన్ ఉగ్రస్థావరంగా మారకూడదు

**ఇంటర్నెట్‌డెస్క్:** లష్కరే తయ్యిబా, జైషే మహమ్మద్ సహా ఐరాస ప్రకటిత ఉగ్రసంస్థలు అఫ్గానిస్థాన్‌లో కార్యకలాపాలు సాగించకుండా చూడాలని ప్రపంచ దేశాలకు భారత్ పిలుపునిచ్చింది. ఆ దేశంలో భద్రతా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నట్లు ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ వెల్లడించారు. అఫ్గానిస్థాన్‌పై ఐరాస భద్రతామండలిలో జరిగిన సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్-అఫ్గాన్ మధ్య సాంస్కృతిక బంధం ఉంది. ఘర్షణలతో దెబ్బతిన్న దేశంలో శాంతి, స్థిరత్వానికి కృషి చేసే విషయంలో భారత ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. అఫ్గాన్‌కు సంబంధించిన కీలక అంశాలపై అంతర్జాయంగా, ప్రాంతీయంగా ఏకాభిప్రాయం, సహకారం ఉండాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాం. ఆ దిశగా మా ప్రయత్నాలు అంతర్జాతీయ వేదికలపై ప్రతిబింబిస్తున్నాయి" అని హరీశ్ పేర్కొన్నారు. అలాగే అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రితో మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రెండుసార్లు చర్చలు జరిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదిలా ఉంటే.. ఏప్రిల్



22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిని ఆ దేశం తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే.

**పాక్-సౌదీ రక్షణ ఒప్పందం.. భారత్ స్పందన ఇదే**

అఫ్గాన్‌లో ఇటీవల భారీ భూకంపం సంభవించింది. ప్రకృతి విపత్తులు, పేదరికం, వ్యాధులు, ఆహార కొరత వంటి సమస్యలతో బాధపడుతోన్న అక్కడి ప్రజలకు సాయం అందించాల్సిన సమయం ఆసన్నమైందని హరీశ్ అన్నారు. ఇటీవలి భూకంపం తర్వాత తక్షణమే స్పందించిన దేశాల్లో భారత్ కూడా ఉంది. ఆహారంతో ఔషధాలు, దుప్పట్లు, జనరేటర్లు, టెంట్లు వంటివాటిని పంపించింది. రానున్న రోజుల్లో ఆ దేశానికి మన నుంచి మరింత సాయం అందనుందని హరీశ్ చెప్పారు. తమ సైన్యంపై దాడులు చేస్తున్న బలోచ్ లిబరేషన్ ఆర్మీ దాని అనుబంధ మజీద్ బ్రిగేడ్‌లపై పాకిస్థాన్ చర్యలను తీవ్రం చేసింది. ఆ రెండింటిని ఉగ్రసంస్థలుగా ప్రకటించాలని ప్రతిపాదించింది. దీనికి చైనా కూడా వంతపాడటం గమనార్హం. పాక్ రాయబారి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఐఎస్‌ఐఎల్-కె, అల్‌ఖైదా, తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్, బలోచ్ దాని అనుబంధ మజీద్ బ్రిగేడ్ వంటి ఉగ్రవాద సంస్థలు అఫ్గాన్ కేంద్రంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అక్కడ దాదాపు 60కి పైగా ఉగ్రవాద శిబిరాలు సీమాంతర దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. కాగా.. బీఎల్‌ఏ, మజీద్ బ్రిగేడ్‌లను అమెరికా ఇప్పటికే విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

## టూరిజం ప్రైవేటుకు ఇచ్చే చర్య దుర్మార్గం.

-మొదటిపేజీ తరువాయి

ధర్నాచౌక్‌లో పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి రామకృష్ణ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కె రామకృష్ణ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలతో టూరిజం అభివృద్ధికి దోహదపడ్డాయని, చిన్నచిన్న సమస్యలు మినహా ఉద్యోగులు ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వర్తించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉద్యోగులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నిర్ణయంపై ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉందని, ఉద్యోగ సంఘ నాయకులను పిలిపించుకుని సమస్యలను తెలుసుకుని ఉద్యోగులకు బరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయిలు విలువగల ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంతో టూరిజం వ్యవస్థను నిర్వీర్యం చేయడమేని స్పష్టం చేశారు. ప్రైవేట్ హొటల్స్ వద్ద కనీసం పార్కింగ్ , ఇతర సౌకర్యాలు ఉండని పరిస్థితి , టూరిజం నిర్వహించే హొటల్స్‌లో విశాలమైన పార్కింగ్ ,ఇదర సదుపాయాలు అద్భుతంగా ఉంటాయని తెలిపారు. హొటల్స్ ప్రైవేట్ వ్యక్తుల నిర్వహించడంతో ఉద్యోగులకు, కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోందని, ఉద్యోగ భద్రత కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. మంచి వాతావరణాన్ని పర్యాటకులకు అందించే టూరిజాన్ని సమీక్షించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతే కాకుండా టూరిజంలో దాదాపుగా 25సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న వందలాది ఉద్యోగులు హక్కులను హరించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబును కొంతమంది తప్పుదారిలో నడిపిస్తున్నారని దీంతో పలు నిర్ణయాలు ప్రజలకు, ఉద్యోగులకు ఆటంకాలుగా మారుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య, టూరిజం, విశాఖ ఉక్కు, ఆర్టీసీ పలు వ్యవస్థలను ప్రైవేట్ పరం చేసి కేవలం అమరావతి రాజధాని నిర్మించడం వలన ప్రజలకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసి నారాయణ, ఛైతన్య, గీతం, విజ్ఞాన్, భాష్యం ప్రైవేట్ విద్యాసంస్థలకు దారాదత్తం చేసి దోచిపెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేట్ పరం చేయడంతో కోట్లాది రూపాయిలు ఫీజులు చెల్లించలేక పేదవాడికి చదువును దూరం చేస్తున్న దుర్మార్గపు నిర్ణయాలతో రాష్ట్రాన్ని ఆదోగతి పాలుచేస్తున్నారని అన్నారు.

అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ టూరిజంలో భాగమైన హొటల్స్ ప్రైవేటీకరణతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. ఉద్యోగులకు నష్టం కలిగించే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, జీవో 23ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ ధర్నాలో సంఘం నాయకులు ప్రసాద్, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు..

## హెల్త్ పాలసీ ద్వారా ఏపీకి రూ.750 కోట్ల ఆదా

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే ఆలోచనలో ఉన్నాం. గతంలో సీఎస్టీ, వ్యాట్ లాంటి సంక్లిష్టమైన పన్నుల వ్యవస్థ ఉండేది. 17 రకాల పన్నులు , 13 రకాల సెస్సులు సర్చార్జిలు ఉండేవి. ఒక ఉత్పత్తికి అనుబంధ ఉత్పత్తులు వచ్చినా పన్నులు వేసే పరిస్థితి ఉండేది. 140 కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం కలిగేలా జీఎస్టీలో రెండు స్లాబులతో సంస్కరణలు తీసుకువచ్చింది. రెండు శ్లాబులతో పన్నుల వ్యవస్థను మరింత సరళతరం చేశారు. ప్రభుత్వానికి ఆదాయం వస్తే అభివద్ధి సంక్షేమం జరుగుతుంది. నెక్స్ జెన్ జీఎస్టీ అమలు దేశంలో ఓ గేమ్ చేంజర్ సంపద సష్టించని వారికి సంక్షేమం చేసే అధికారం లేదు. కేంద్రం తీసుకువచ్చిన ఈ సంస్కరణలతో ముందుగానే దీపావళి, దసరా పండుగల బోనస్ ఇచ్చారు. 99 శాతం మేర వస్తువులన్నీ 5 శాతం పన్ను పరిధిలోకే వచ్చాయి. పేద మధ్యతరగతి ఇలా అందరికీ లబ్ది కలుగుతుంది. ఈ రిఫారమ్స్ వల్ల పన్ను చెల్లింపు దారుల సంఖ్య 1.51 కోట్లకు పెరిగింది. అలాగే జీఎస్టీ వసూల్లు 22 లక్షల కోట్లకు పెరిగాయి. వన్ నేషన్ %-% వన్ ట్యాక్స్ అనే విధానం సక్రమంగా అమలు కావటం వల్ల ప్రయోజనం చేకూరుతోంది. ఈ నెక్స్ జెన్ రిఫారమ్స్ వల్ల ప్రపంచవ్యాప్తంగా డబుల్ డిజిట్ గ్రోత్ సాధించే దేశంగా భారత్ ఉంటుం. జీఎస్టీ సంస్కరణలతో వచ్చిన ప్రయోజనాలను ప్రజలందరికీ చేరువ చేసే బాధ్యత అందరం తీసుకోవాలి. నిత్యావసర వస్తువులు సబ్బులు, టూత్ పేస్టు, షాంపూలు, నెయ్యి లాంటి వస్తువులన్నీ 5 శాతానికి వచ్చాయి. ఏసీలు, ఫ్రిడ్జ్ ల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయి. జీవిత భీమా, ఆరోగ్య భీమాలకు కూడా జీఎస్టీ సున్నా శాతానికి వెళ్లింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.750 కోట్ల వరకూ ఏపీకి ఆదా అవుతుంది. అగ్రిటెక్ యంత్రాలకు కూడా గణనీయంగా పన్ను తగ్గింది. రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఇళ్ల నిర్మాణానికి వినియోగించే వస్తువుల ధరలు కూడా 5 శాతం శ్లాబ్ లోకి వచ్చాయి. నిర్మాణ రంగం పుంజుకుంటుంది. సాధారణ ప్రజలు కూడా వినియోగించుకునేలా ఎలక్ట్రానిక్స్ వస్తువులపై జీఎస్టీ తగ్గిందని గుర్తు చేశారు.

## దిశాపటాని ఇంటిపై

## కాల్పులు జరిపిన గ్యాంగ్ ఎన్ కౌంటర్

**లక్నో :** బాలీవుడ్ హీరోయిన్ దిశా పటానికి సొంత ఊరు అయిన బరేలీలోని వారి ఇంటిపై కాల్పులు జరిపిన ఇద్దరు నిందితుల్ని పోలీసులు ఎన్ కౌంటర్ లో చంపేశారు. తామే కాల్పులు జరిపామని గోల్డీ బ్రార్ గ్యాంగ్ ప్రకటించుకుంది. యూపీ సీఎం ఆదిత్యనాథ్ ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్నారు. నిందితుల్ని వదిలి పెట్టబోమని దిశాపటాని తండ్రి కి ఫోన్ చేసి మరీ స్వయంగా హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే నిందితులు ఎన్ కౌంటర్ అయ్యారు. బాలీవుడ్ నటి దిశా పటాని తల్లిదండ్రుల నివాసం ముందు జరిగిన కాల్పుల ఘటనలో నిందితులు పోలీసులతో ఎదురుకాల్పుల్లో చనిపోయారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు గాజియాబాద్‌లో రవీంద్ర అలియాస్ కుల్లు , అరుణ్ ఉన్నట్లుగా గుర్తించారు. వారిని పట్టుకునేందుకు వెళ్లారు. అయితే వారిద్దరూ కాల్పులు జరిపి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఎదురు కాల్పులు జరిపి వారిని పట్టుకున్నారు.కానీ బుల్లెట్ గాయాలతో వారు చనిపోయారు. ఈ ఇద్దరు గోల్డీ బ్రార్ , రోహిత్ గోదారా గ్యాంగ్‌కు చెందినవారిగా తేలింది. శుక్రవారం అర్ధరాత్రి సుమారు మూడున్నర గంటలకు బరేల్లీలోని సివిల్ లైన్స్‌లో దిశా పటాని తల్లిదండ్రుల ఇల్లు ముందు ఇద్దరు బైక్ రైడర్లు దిశా పటాని ఇంటికి వచ్చారు. కుక్క వారిని చూసి అరవడంతో రిటైర్డ్ ఆూఖ అయిన దిశా పటాని తండ్రి జగదీష్ పటాని బాల్కనీకి వచ్చారు. వారిని ప్రశ్నించగా, ఒక నిందితుడు "కిల్ హిం" అని చెప్పి, విదేశీ తయారీ గన్‌తో 7 రౌండ్లు కాల్పులు జరిపారు. ఇందులో రెండు ఏరియల్ షాట్స్. జగదీష్ పోలీసు కావడంతో పిల్లర్ వెనుక దాక్కుని తప్పించుకున్నారు. ఇంట్లో జగదీష్, తల్లి పద్మ, సోదరి ఖుష్బూ, సోదరుడు సూర్యాంశ్ ఉన్నారు. దిశా ఆ సమయంలో ముంబైలో ఉన్నారు. ఎవరూ గాయపడలేదు. ఘటన తర్వాత కెనడాలో దాగి ఉన్న గ్యాంగ్‌స్టర్, రోహిత్ గోదారా గ్యాంగ్ సోషల్ మీడియాలో తమ పనేనని ప్రకటించుకుంది. "జస్ట్ ట్రైలర్" అని హెచ్చరించారు. జగదీష్ పటాని ఫిర్యాదు మేరకు బరేల్లీ పోలీస్ ఈఎఫ్ఐ నమోదు చేశారు. 5 టీమ్స్ ఏర్పాటు చేసి, అఱు౧ ఫుటేజ్ స్కాన్ చేశారు. నిందితుల్ని గుర్తించి.. పట్టుకునేందుకు ప్రయత్నించడంతో ఎన్ కౌంటర్ జరిగింది.

## విపక్షాలకు అవకాశమిస్తే..

## చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది

**ఇంటర్నెట్ డెస్క్:** ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటుదారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. "బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా

## కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రిబ్కో ఛైర్మన్ వి.సుధాకర్ చౌదరి



**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 18 :**క్రిబ్కో (క్రిషక్ భారతి కోఆపరేటివ్ లిమిటెడ్) నూతన ఛైర్మన్‌గా ఎంపికైన తెలుగు వ్యాపారవేత్త వల్లభనేని సుధాకర్ చౌదరి గురువారం గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వల్లభనేని సుధాకర్ చౌదరి కి ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపి పుష్పం గుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. సహకార రంగంలో రెండవ అతి పెద్ద ఎరువుల కంపెనీ అయిన క్రీషక్ భారతి కో -ఆపరేటివ్ లిమిటెడ్ ఛైర్మన్ గా ఎరువులు, వ్యవసాయ రంగాలను బలోపేతం చేయడంలో కృషి చేయాలని సుధాకర్ చౌదరి కి ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు. ఈ కార్యక్రమం విజయ డైరీ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్ట్ కు రూ 10,00,116 విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 18:** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి భారీగా విరాళాలు అందుతున్నాయి. చైర్మన్ బీఆర్ నాయుడు ను క్యాంప్ కార్యాలయంలో కలిసి విరాళం డిడిని అందజేసిన విజయనగరం కు చెందిన దాత కృష్ణహరీష్ ఈశ్వరబోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి సమక్షంలో విరాళం అందజేసిన దాత



## బైరెడ్డిని ఘనంగా సన్మానించిన వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పారశాల సిబ్బంది, టిడిపి శ్రేణులు

**కనిగిరి సెప్టెంబర్ 18 అంకుశం న్యూస్ :**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పారశాలలో గురువారం ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలకు మండలంలోని



జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వగ్గంపల్లి టిడిపి సీనియర్ నాయకులు, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిని పామూరు మండల ఎంఈఓ కరుణకుమారి,వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వలివర్తి వెంకట నరసరాజు, వగ్గంపల్లి సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, పామూరు మండల టిడిపి శ్రేణులు దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, జనసేన నాయకులు యలమందల రహీముల్లా, పామూరు పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, తడికమల్ల సుబ్బారావు, వగ్గంపల్లి టిడిపి సీనియర్ నాయకులు చావా సుబ్బారావు రెక్కల రమణారెడ్డి వగ్గంపల్లి గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మవరం బాబూ బాలాజీ కి నృత్య కళారత్న అవార్డు!

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 18:** అనంతపురంలోని లలిత కళాపరిషత్ లో రంగస్థలం సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వ్యవస్థాపకులు, డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ చేస్తున్న కూచిపూడి విభాగంలో ఎన్నో సేవలను చేశారు. ఈ సందర్భంగా బాబు బాలాజీ వారి




చేస్తున్న సేవలను పురస్కరించుకొని కార్యనిర్వాహకులు పెద్ద ప్రోగు ఆనంద్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అధినేత నాగేంద్ర గౌడ్ చేతుల మీదుగా నృత్య కళా రత్న అవార్డుతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం బాబు బాలాజీ మాట్లాడుతూ నాట్యం అనేది నాకు దేవుడు ఇచ్చిన వరము అని తెలిపారు. ఆ నాట్యాన్ని పదిమందికి నేర్పించడం, నాకు తృప్తి, సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. నన్ను ఈ పరంగా అవార్డుతో సన్మానించడం మరుపురాని రోజు అని వారు తెలిపారు.

## ఘనంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు.!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 18:** పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ, పిజీ కళాశాలలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రివర్యులు డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో మమేకమై ,డా. పల్లె రఘునాథరెడ్డి సాధించిన విజయాలు గూర్చి, ఆయన ఎదిగిన తీరు గురించి వారు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు.పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసారు.

# ఘనంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు.**









**అంకుశం ప్రతినిధి /పుట్టపర్తి: సెప్టెంబర్18:** పుట్టపర్తి నియోజవర్గంలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచే కాకుండా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పల్లె అభిమానులు ,టీడీపీ కుటుంబ సభ్యులు,బీజేపీ, జనసేన కార్యకర్తలు వందలాది మంది వాహనాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భారీగా తరలివచ్చి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త చెరువులో మాజీ మంత్రికి పూట పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అక్కడి నుంచి బుక్కపట్నం లో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానికంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు .అక్కడి నుంచి జానకంపల్లి, కర్ణాటక నాగేపల్లి, పుట్టపర్తికి చేరుకున్నారు. సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే భారీ ఎత్తున గజమాలలతో క్రేన్ ద్వారా మాజీ మంత్రి కి ఘన స్వాగతం పలికారు. కూటమి పార్టీల నాయకులు, ప్రముఖులు ,కార్యకర్తలు పూలమాలతో మాజీ మంత్రిని ప్రత్యేకంగా సత్కరించారు. పుట్టపర్తిలోని వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి పుట్టపర్తి టీడీపీ కార్యాలయానికి విచ్చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వందలాది మంది కార్యకర్తలు , అభిమానులు పుట్టపర్తికి విచ్చేసి మాజీ మంత్రికి భారీగా పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుంచి కూటమి పార్టీల కార్యకర్తలు ,వివిధ ప్రముఖులు,పల్లె అభిమానులు భారీగా తరలిరావడంతో పుట్టపర్తి పల్లె క్యాంపు,భారీగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు టీడీపీ కన్వీనర్లు బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్,మల్లి రెడ్డి, జయచంద్ర, మైలే శివశంకర్, గోపాల్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి యువ నాయకులు రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, ఓబులేసు, శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప, కొత్తచెరువు చెందిన టిడిపి పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు మండల కన్వీనర్ రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి తుమ్మల మహబూబ్ బాషా, సర్పంచులు సాగునీటి సంఘం అధ్యక్షులు, సింగల్ విండో డైరెక్టర్లు ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ డి టి విషయం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలి.

- సంస్థ ఎఫ్ సి ఆర్ ఏవిషయంలో ప్రధానమంత్రి కి విజ్ఞప్తి చేయాలని,
- పవన్ కళ్యాణ్ గారికి, డా. పోతుల నాగరాజు

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 18:** రాయలసీమ జిల్లాల ప్రజల జీవనాడి, అనంతపురం జిల్లా ప్రజల గుండె కాయ అయిన ఆర్డిటి సంస్థ మనుగడను కేంద్ర ప్రభుత్వం యొక్క నిర్ణయం తో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. అని పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు కొన్ని నెలలుగా ఆ సంస్థ మీద జరుగుతున్న ప్రచారాలు, ఆ సంస్థ భవిష్యత్తు కోసం చేస్తున్న ఉద్యమాలు, గతంలో ఏం ఒక్క సంస్థ కోసం ఇలా జరగడం లేదు. దీనికి ప్రజా ప్రతినిధులు యొక్క చేతకాని తనం, ఈ జిల్లా ప్రజలకు తీరని నష్టం జరుగుతుంది. అని పోతుల నాగరాజు అన్నారు. ఇలాంటి తరుణం లో కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, ప్రధాన మంత్రి గారికి అత్యంత అప్పుడు రాష్ట్ర ఉపాముఖ్యమంత్రి గారు ఈ సంస్థ యొక్క మనుగడ కు ముందుకు రావాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (%ూూ% ) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు గారు పవన్ కళ్యాణ్ గారికి విజ్ఞప్తి చేస్తూ, ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వం తో చర్చించి, ఈ సమస్య పరిష్కారం కోసం ప్రధానమంత్రి తో మాట్లాడాలని,







రాయలసీమ జిల్లా లోని దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజలకు, రైతు లకు, మహిళలకు, వికలాంగులకు న్యాయం చేయాలని పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము. అని పోతుల నాగరాజు అన్నారు

## పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించండి .

- శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి
- జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 18** :అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు పంచాయతీరాజ్ శాఖ ద్వారా అందించాలని ఈ శిక్షణా శిబిరాల ద్వారా మీ నైపుణ్యం పెంపొందించేందుకు ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజం అన్నారుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీ రాజ్ శిక్షణా సంస్థ వారి ఆధ్వర్యంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు మరియు ఇతర పంచాయితీ రాజ్ అధికారులకు స్థానిక డి.పి.ఆర్.సి భవనం నందు ఏర్పాటు చేసిన పంచాయితీ పురోగతి సూచిక %ూూ×-ఎ%2.0 శిక్షణా కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. మొదటగా జిల్లా ప్రజా పరిషత్ ఇంజనీరింగ్ ఉప విభాగం -1 నందు ఆఫీసు సబార్డినేట్ గా పనిచేస్తూ మరణించిన ప్రసాద్ కి నివాళులు అర్పించారు, అనంతరం చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ పంచాయితీ రాజ్ వ్యవస్థ క్షేత్ర స్థాయిలో ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమైన శాఖ అని, అలాంటి శాఖ పనితీరు అంచనా వేయడానికి, ప్రజలకు



చేకూరిన లబ్ధిని, అభివృద్ధిని అంచనా వేయడానికి ప్రతి ఒక్కరూ పనితీరును అంచనా వేసుకుని, ఏ స్థాయిలో పురోగతి ఉంది, ఎక్కడ ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉంది అని తెలుసుకోడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్క అధికారి, ప్రజా ప్రతినిధులు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో సంభందిత సిబ్బందితో పంచాయితీ పురోగతిపై సమగ్ర అంచనా చేయించి, మరింత సమర్ధవంతంగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.శివ శంకర్ , ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.వెంకట సుబ్బయ్య గారు, యం.పి.డి.ఓ లు, ప్రజా ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన బార్లకు లాటరీ తీసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 18:** అనంతపురం జిల్లాలో నూతన బార్ పాలసీలో భాగంగా రెండవ దఫా రీ నోటిఫికేషన్ మేరకు 9 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా రెండు బార్లకు సంబంధించి మాత్రమే దరఖాస్తులు రావడం జరిగింది. సదరు కళ్యాణదుర్గం, గుత్తిలో రెండు బార్లకు అభ్యర్థి ఎంపికకు లాటరీ పద్ధతిలో జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అనంతపురము కార్యాలయంలో నేటి గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆధ్వర్యంలో పారదర్శకంగా దరఖాస్తుదారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతిలో ఎంపికైన వారికి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్ రెడ్డి, సిబ్బంది, లాటరీ దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ను కలిసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్**

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి : సెప్టెంబర్18:** సత్య సాయి పుట్టపర్తి జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు తీసుకున్న శ్యాంప్రసాద్ ను పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుట్టపర్తి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉన్న కలెక్టర్ శ్యాం ప్రసాద్ ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాల తో సన్మానించారు. అనంతరం సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సత్యసాయి పుట్టపర్తి జిల్లా అభివృద్ధికి మీవంతు సహాయ సహకారాలు ఎంతో అవసరం అన్నారు. జిల్లా అభివృద్ధికి



ప్రభుత్వపరంగా మరియు కూటమి పార్టీల నుంచి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నూతన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హామీ ఇచ్చారు.మాజీ మంత్రి తోపాటు పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ నాయకులు బోయ రామాంజినేయులు, రామారావు



లక్ష్మీపతి గంగాధర్ నాయుడు, ప్రేమ్ నాథ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ ,కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాలి

**- వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సూచన**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 18:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో అధికారులు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాలనివ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ యూరియా పంపిణీకి సంబంధించి అవసరం ఉన్న చోట తప్పకుండా సరఫరా చేసి పంపిణీ చేయాలన్నారు. ఐఎఫ్ఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ లో మరియు భౌతిక నిల్వలకు తేడా లేకుండా యూరియా పంపిణీని మానిటర్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని, మార్క్ఫెడ్ డిఎంని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వచ్చే బుధవారంలోపు ఆన్లైన్ నివేదిక అందించేలా చూడాలని, యూరియా పంపిణీకి సంబంధించిన నివేదిక రోజు అందించాలన్నారు. ఉపయోగమున్నచోట యూరియా ఔట్రిచ్ క్యాంపెయిన్ చేయించాలని, ఈ క్యాంపెయిన్ కి ఎక్కువ రైతులు వచ్చేలా చూడాలని, దీనిపై మానిటర్ ఎప్పటికప్పుడు జరగాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఈకేవైసీ, ఎన్పీసీఐ లింక్ పెండింగ్ పై దృష్టి



పెట్టి చేపట్టాలన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలలో అమలవుతున్న పథకాలను రైతులకు చేరవేసే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొక్కజొన్న, వేరుశనగ, తదితర పంటలు కోత దశలో ఉన్నాయని, వాటి ప్రస్తుత మార్కెట్ ధరలను గమనిస్తూ సీఎం యాప్ లో క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ నమోదు చేసేలా పర్యవేక్షించాలని మార్కెటింగ్ ఏడీని ఆదేశించారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ ఆర్టికల్చర్ (ఎంఐడిహెచ్) కింద పెండింగ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఈ కార్యక్రమం కింద ఉద్యాన శాఖ, మార్కెటింగ్ అధికారులు కలిసికట్టుగా పని చేయాలని, ప్రణాళిక తయారు చేసుకుని ప్రైవేట్ డీలర్లతో రైతులను కలిపేలా చూడాలన్నారు. యూరియా అవుట్ రీచ్, ఆయా శాఖల పరిధిలో జరిగే ఇతర కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో ప్రతిక్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ప్రతి కార్యక్రమం గురించి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటల



సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీలైనంత వరకు ఒకే గ్రామంలో ఎక్కువ ఆయిల్ ఫామ్ తోటల సాగు చేయించాలన్నారు. నేషనల్ బ్యాంబో మిషన్ (ఎన్బిఎం) లక్ష్యాలు చేరుకునేందుకు దృష్టి సారించాలన్నారు. అవుట్ రీచ్ కార్యక్రమాల్లో ఏపీఎంఐపీ అధికారి, ఆయా శాఖల అధికారులు కూడా పాల్గొనాలన్నారు. సిరికల్చర్ శాఖకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పశుకిషాన్ క్రెడిట్ కార్డులను 100 శాతం పారదర్శకంగా అందజేయాలని, ప్రతి సమావేశంలోనూ ఈ కార్డుల గురించి రైతులకు తెలియజేయాలన్నారు.

- ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మార్కెటింగ్ ఏడి రాఘవేంద్ర కుమార్, డిసిఓ అరుణ కుమారి, సిరికల్చర్ ఏడి విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి, ఫిషరీస్ ఏడి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చింది

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు దొంగ గద్దె దిగు కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ**

**- దాదా గాంధీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు**

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 18:** కేంద్రంలో బిజెపి పార్టీ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిందని ఇది రాహుల్ గాంధీ నిరూపిస్తున్నారని ప్రజలందరూ గమనించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ అన్నారు. ఈరోజు అనంతపురము నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలి దాదా గాంధీ అనంతపురం అర్బన్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ పిలుపు మేరకు స్థానిక టవర్ క్లాక్ వద్ద వోట్ చొర్ గద్దె దిగు వాట్ చొర్ గద్ది చోడే అనే నినాదం తో బీజేపీ రాజ్యాంగవ్యతిరేక అధికారం" ఓటు దొంగ గద్దె దిగు" కార్యక్రమానికి మద్దతుగా సంతకాల సేకరణ...

భారతీయ జనతా పార్టీ2019.మరియు 2014 ఎలక్షన్లలో ఎలక్షన్ కమిషన్ చేతుల్లో పెట్టుకొని అక్రమ పద్ధతిలో ఈవీఎం ట్యాంపరింగ్ ఈవీఎంల మార్పిడి మాత్రమే కాక స్థానికేతులను తమకు అనుకూలంగా ఉన్న దొంగఓటర్లను దేశవ్యాప్తంగా వారికి అనుకూల మైనటువంటి చోట అనుకూలమైనటువంటి నియోజక వర్గాలో దాదాపు కోటి మందిని దొంగ ఓటర్ల ను చేర్చి వంద నియోజకవర్గాల్లో ఓట్లను తారుమారు చేసి అధికారం



చేజిక్కించుకున్నట్లు సాక్షాదారాలతో సహా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ %ఖూూ% నాయకులు రాహుల్ గాంధీ గారు దేశవ్యాప్తంగా పార్టీ నిఘా వ్యవస్థ ద్వారా పరిశీలించిన అనంతరం సాక్షాదారాలతో సహా కర్ణాటక ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అస్సాం మణిపూర్ ఛత్తీస్గఢ్ మధ్యప్రదేశ్ ఢిల్లీ రాష్ట్రాలలో భారీ స్థాయిగా దొంగ ఓట్లను చేర్పించి వారి ద్వారా గెలుపొందినట్లు సమాచారం ఇవ్వడం ముఖ్యంగా కొన్ని నియోజకవర్గాలలో ఒక్కొక్క ఇంట్లో వందల ఓట్లు ఉన్నట్లు ఆశ్చర్యకరమైనటువంటి విషయం ఏంటంటే స్వతంత్రం వచ్చినప్పటి నుంచి జీరో అడ్రస్ మీద వేల ఓట్లు ఉండడం ఫోటో లేకుండా ఓటర్ ఐడి కార్డులు ముద్రించడం ఫోటో ఉన్న అడ్రస్ లు విచిత్రంగా ఉండడం ఒకటే ఓటర్కు ఐదు ఆరు రాష్ట్రాలలో ఓట్లు ఉండడం ఈ విధంగా దేశవ్యాప్తంగా జరగడమే కాకుండా.. ఉత్తర ప్రదేశ్



లో స్థానిక ఎన్నికల కోసం జరుగుతున్న %ూ×జ% ఓటింగ్ సర్వేలో మొహువ మండలం జయపూర్ గ్రామంలో మొత్తం ఓటర్లు 16,000 ఉంటే కేవలం మూడు చిన్న గదులు ఉన్న ఒక్క ఇంట్లోనే 4271 ఓట్లు ఈసీ చేర్చడం జరిగిందనీ రుజువయింది.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కాపు గాజుల వాసు.జిల్లా మైనారిటీ అధ్యక్ష లు హనిగి శర్మాస్ వలి.నవాబ్ జాకీర్ హుస్సేన్. స్టేట్ మైనార్టీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ షేక్ మహమ్మద్ యూసుఫ్. కాంగ్రెస్ నాయకులు షఫీ. మసాలా రవి. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మురళి. %చీూఖ×% జిల్లా అధ్యక్షుడు ఓబులేసు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ. మోదీన్ బాషా. ఇలా నాయకురాలు పోలక్క. ఇంతియాజ్. యాశ్వంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఆర్డీటీ పరిరక్షణకు ప్రజా ఉద్యమం

**- చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగి సమస్య పరిష్కరించాలి**

**- జిల్లా మంత్రులు అధికార పార్టీ నేతలదే బాధ్యత**


**- ఆర్ డి టి కి కులం రంగు పూస్తారా**

**- వైయస్సార్సీపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 18 :** దేశంలోనే అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఆర్డీటీ సేవలు ఎనలేనివి. విద్య, వైద్యం, క్రీడ రంగాలతో పాటు పేదరికం రూపుమాపేందుకు ఆర్డీటీ కృషి చేస్తోంది. ప్రభుత్వానికి సమాంతరంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ కేంద్ర ప్రభుత్వ తీరుతో ఉనికి కోల్పోయే పరిస్థితికి వచ్చింది. వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆర్డీటీకి మతం బూచి చూపి దేశం నుంచి వెళ్లిపోయేలా చూస్తున్నారు. విదేశీ నిధులు రాకుండా అడ్డుకుని ఆర్డీటీ సేవలు అందించలేని పరిస్థితికి తెచ్చారు.ఆర్డీటీ మూతపడుతుందని ప్రజల్లో భయాందోళన ఉంది. ఎంతో మంది నిరుపేదలకు ఆర్డీటీ చేయూత ఇచ్చింది. మహిళా సాధికారతకు కృషి చేసింది. అని అనంత గుర్తు చేశారు బత్తలపల్లి, కణేకల్లు, కళ్యాణదుర్గంలో ఆర్డీటీ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రిలో ఏటా 8.50 లక్షల మందికి వైద్య సేవలు అందుతున్నాయి. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఆర్డీటీ సంస్థ మార్గదర్శకంగా నిలిచింది. ఎంతో ఎఫెక్టివ్గా పని చేసింది. అని అన్నారుఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, రాజకీయా పార్టీలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు. అని అనంత వెంకట్రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారుఆర్డీటీ సంస్థ సేవలు, ఆవశ్యకతపై ఈ ఏడాది ఏప్రిల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశా. జిల్లా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరాం. సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించా. అయినా ఫలితం శూన్యం.ఌ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కూడా గతంలో ఆర్డీటీతో చర్చించారు. అయినా ఫలితం లేకపోయింది. అని అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు ఈ ఏడాది సెప్టెంబర్ నెలలోగా ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ కాకుంటే ఆర్డీటీ మూసివేసే పరిస్థితి వస్తుంది.

ఆర్డీటీ విషయంలో ప్రజల్లో ఎంత ఆందోళన ఉందో ఇటీవల అనంతపురంలో జరిగిన నిరసనే నిదర్శనం.గత ఎన్నికల సమయంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తూ ఆర్డీటీ ప్రతినిధులను కలిసి ఆర్డీటీకి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా పట్టించుకోలేదు.ఌఅని అనంత వెంకట్రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. చంద్రబాబు మద్దతు లేకపోతే ఎన్డీయే అధికారంలో ఉండదని టీడీపీ నాయకులే చెబుతున్నారు. చంద్రబాబుకు సొంత ప్రయోజనాలు తప్పితే ఆర్డీటీ విషయం పట్టదం లేదా? ఆర్డీటీపై లక్షలాది మంది ఆధారపడి ఉన్నారన్న విషయం ఎందుకు తెలుసుకోలేకపోతున్నారు? ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేయించే విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలి ఆర్డీటీ పరిరక్షణ కోసం గతంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తలారి రంగయ్య నాయకత్వంలో బైక్ ర్యాలీ, పాదయాత్రలు చేశాం. - ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుతో మాట్లాడి ఆర్డీటీ సేవలు కొనసాగేలా చూడాలి.ఌఅని అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు . అవసరమైతే అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపండిఌకేంద్రం కూడా ఆర్డీటీ సేవలు గుర్తించాలని కోరుతున్నాం. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం







చేస్తాం.ప్రభుత్వాలు దిగిరాకపోతే అందరినీ కలుపుకుని ప్రజా ఉద్యమం నిర్మించి ప్రభుత్వం మెడలు వంచుతాం. అని అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గం. తాడిపత్రిలో దౌర్జన్యం చేసే జేసీ ప్రభాకర్ రెడ్డిని ఎందుకు అడ్డుకోరు?

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ని తాడిపత్రిలోకి అనుమతించాలి

ప్రతి సారి అడ్డంకులు సృష్టించడం సరికాదు తాడిపత్రిలో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. అని అనంత వెంకట్రాం రెడ్డి అన్నారు

## గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి.!

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 18(అంకుశం పత్రిక):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న హిస్టరీ లెక్షరర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాముల్ డేవిడ్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీలో హిస్టరీ సబ్జక్టు నందు యాభై ఐదు శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరని, అనుభవం, నెట్, సెట్, పిహెచ్డి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఈనెల 22న జరుగు ఇంటర్వ్యూ, డెమో క్లాసుకు బయోడేటా, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో నేరుగా హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 8688191034 నంబరులో సంప్రదించాలన్నారు.



## .సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు శ్రీశేషాచల లింగేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 18:** చంద్రగిరి మండలం కందులవారి పల్లెలో వెలసిన శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి ఆలయంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా సదరు రోజులలో ఉదయం శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి, పరివార దేవతలకు, శ్రీ ఉమామహేశ్వరి అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు. అక్టోబర్ 02వ తేదీన విజయదశమి సందర్భంగా రుద్ర హెూమం ఉదయం 10 గం.లకు జరుగనుంది. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 22న ఉమామహేశ్వరి దేవి అలంకారం, 23వ తేదీ శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారం, 24వ తేదీ శ్రీ గాయత్రి దేవి అలంకారం, 25వ తేదీ శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారం, 26వ తేదీ శ్రీ లలితా దేవి అలంకారం, 27వ తేదీ శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం, 28వ తేదీ శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారం, 29వ తేదీ శ్రీ సరస్వతి దేవి అలంకారం, 30వ తేదీ శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ 01వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం, అక్టోబర్ 02వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారాలలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



## 26 నుంచి ఫ్రెండ్స్ షటిల్ టోర్న మెంట్స్

## - జిల్లా బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 18:** భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మవరం పట్టణం ఎన్జీవో హెూమ్ లో ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్ 26.9.2025 నుంచి 28.9.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని సత్య సాయి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి తెలిపారు.కావున ధర్మవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి షటిల్ క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు . ఈ టోర్నీలో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు 300/- రూ 24.9.2025వ తేదీ లోపు చెల్లించవలెను. ఈ టోర్నమెంట్ ఉదయం 6.గంటల నుంచి సాయంకాలం 4.గంటల వరకు నిర్వహించబడును. విజేతలకు సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి అన్ని బహుమతులు డోలా రాజారెడ్డి స్పాన్సర్ చేస్తున్నారు

విజేతలకు బహుమతులు. మొదటి బహుమతి :10,000/-,రెండవ బహుమతి : 7,000/-, మూడవ బహుమతి :5,000/-, నాలుగవ బహుమతి:3,000/-



## కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 18:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు. శ్రీ కపిలేశ్వరాలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకోసం ఆలయంలో విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.నవరాత్రి ఉత్సవాలకు సెప్టెంబరు 22న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవ కలశ స్థాపన, వాస్తుపూజ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 23న శ్రీ కామాక్షి దేవి, సెప్టెంబరు 24న శ్రీ ఆదిపరాశక్తి, సెప్టెంబరు 25న మావడి సేవ అలంకారం, సెప్టెంబరు 26న శ్రీ గాయత్రి అలంకారం, సెప్టెంబరు 27న బాల త్రిపుర సుందరి, సెప్టెంబరు 28న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, సెప్టెంబరు 29న శ్రీఅన్నపూర్ణాదేవి, సెప్టెంబరు 30న శ్రీ మహిషాసురమర్ధిని, అక్టోబరు 1న శ్రీ సరస్వతి దేవి, అక్టోబరు 2న శ్రీ శివపార్వతుల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 2న చివరిరోజు శ్రీ అభయహస్త ఆంజనేయస్వామివారి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, దేవి భాగవతంపై పురాణ ప్రవచనం, లలితసహస్రనామ పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**అంకుశం న్యూస్ కడప సెప్టెంబర్ 18:** దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా సదరు రోజులలో ప్రతిరోజూ ఉదయం 11 గం.ల నుండి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. ప్రతి రోజూ సాయంత్రం 07 గం.లకు వాహన సేవలు ప్రారంభం కాగా, 28వ తేదీ గరుడ వాహనంపై 05.00 గం.లకు స్వామి, అమ్మవారు భక్తులను ఆశీర్వదించనున్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 22వ తేదీ సాయంత్రం తిరుచ్చి ఉత్సవం, 23వ తేదీ శేష వాహనం, 24వ తేదీ చిన్న ప్రభ వాహనం, 25వ తేదీ హనుమంత వాహనం, 26వ తేదీ గరుడ వాహనం, 27వ తేదీ ముత్యపు పందిరి వాహనం, 28వ తేదీ గరుడ వాహనం, 29వ తేదీ తిరుచ్చి వాహనం, 30వ తేదీ సర్వభూపాల వాహనం, అక్టోబర్ 01వ తేదీ చిన్న శేష వాహనం, అక్టోబర్ 02వ తేదీ అశ్వవాహనంపై స్వామి, అమ్మవారు విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.